సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
మంగళవారం 27 మే 2025
పేజీలు - 08








# నేడే పసుపు పండుగ!
# మహానాడుకు సర్వం సిద్ధం

- తొలిరోజు 23,500 మంది పార్టీ ప్రతినిధుల సభ
- సంస్థాగత నిర్మాణం, పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణపై అధినేత దిశానిర్దేశం
- రెండో రోజు కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై సమగ్రంగా చర్చే
- మూడవ రోజు 5లక్షల మందితో భారీ బహిరంగ సభ
- కడపకు చేరుకున్న జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్
- నేడు కడపకు రానున్న అధినేత, సీఎం చంద్రబాబు బాబు నాయుడు
- ఇరువురు నేతలు మూడురోజులు మహానాడు ప్రాంగణంలోనే బస

2లో

కడపకు చేరుకున్న

## సీఎం చంద్రబాబు

**రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం**



**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

జిల్లాలో మంగళవారం నుంచి ప్రారంభమవుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు సోమవారం రాత్రి కడపకు చేరుకున్నారు. ఈ నెల 27,28,29 తేదీలలో మూడు రోజు లపాటు జరగనున్న మహానాడులో పాల్గొనేం దుకు గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరిన సీఎం రాత్రి 7:35 గంటలకు కడప విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కడప విమానాశ్రయంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు, పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసులు రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జిల్లాకలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ లు ముఖ్యమంత్రికి.. పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం మహానాడు ప్రాంగణానికి సాయంత్రం 7.40 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు.






## విలేఖర్లు వాస్తవ వార్తలు రాయాలి కానీ తప్పుడు వార్తలు రాయకూడదు

ఖాజీపేట, మేజర్‌న్యూస్: నిన్న ఒక దినపత్రికలో చెరువు మట్టితో టిడిపి నేత వ్యాపారం అంటూ ఒక వార్త ప్రచురితమైంది ఈ వార్త పైన తెలుగుదేశం పార్టీ నాయకులు, కేసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ రెడ్డెం రవీంద్రారెడ్డి సోమవారం విలేఖర్లతో మాట్లాడుతూ ఇలాంటి అబద్ధపు వార్త ప్రచురితం కావడం చాలా దారుణమన్నారు. చెరువులో మట్టి తరలించడానికి నాకు ఎలాంటి సంబంధం లేదు. ట్రాక్టరుకు రూ. 500 డబ్బు వసూలు చేస్తున్నట్టు రాశారు. ఇది పూర్తిగా అవాస్తవం. ఇలాంటి అవాస్తవమైన కథనాలను వార్తలను ఎలా రాస్తారు.. నేను నిజంగా మట్టి తరలిస్తుంటే వార్తలు రాస్తే నేను బాధపడేవాన్ని కాదు. కానీ నాకు ఎలాంటి సంబంధం లేకపోయినా వార్తలు రాయడం నన్ను బాధించింది. వార్త రాసేటప్పుడు కనీసం మీ దగ్గర ఎలాంటి ఆధారాలు ఉన్నాయో చెప్పాలని నేను కోరుతున్నాను. చెరువులో మట్టి ఎక్కడికి పోతుంది. ఎవరు తీసుకెళ్తున్నారు. ఏ అవసరాలకు వాడుతున్నారు. అన్న కనీస విచారించకుండా వార్తలను ఎలా ప్రచురిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. నాకున్న సమాచారం ప్రకారం దుంపలగట్టు వైఎస్ఆర్సిపి నాయకుడు ఇచ్చిన తప్పుడు సమాచారం మేరకే నాపై బురదజల్లే విధంగా సమాజంలో నా పరువుకు భంగం కలిగే విధంగా వార్తలు రాసినట్లు తెలుస్తోంది. పత్రికా విలేకరులకు ఎవరైనా ఎలాంటి సమాచారం ఇచ్చినా వాటిలో నిజానిజాలు గుర్తించి నిజంగా తప్పు జరిగి ఉంటే వార్తలు రాయవచ్చు.. తప్పు లేకపోయినా ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా తప్పుడు వార్తలు రాయడం ఎంతవరకు సమంజసము ఆలోచించుకోవాలి. దీనిపై నేను ఖాజీపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తానని అలాగే నా పరువుకు భంగం కలిగే విధంగా వార్త రాసినందుకు కారకులైన అందరి పైన పరువు నష్ట ధావా వేస్తానని తప్పుడు వార్త రాసిన వారందరినీ న్యాయస్థానం ముంగిట నిలబెడతాననీ అన్నారు. పత్రికా విలేకరులకు ఎవరైనా సమాచారం ఇస్తే అందులో నిజానిజాలను విచారించి వాస్తవాలను ప్రజలకు తెలియచేస్తూ విలువలతో కూడిన వార్తలను ప్రజలముందు తీసుకెళ్లాలని కోరారు అలాకాకుండా అవాస్తవ వార్తలు రాస్తే సమాజంలో పత్రిక పరువు పోవడమే కాకుండా సమాజంలో చులకన అవుతారన్న విషయాలు గుర్తుంచుకోవాలి అని కోరారు. ఏఈ వివరణ దుంపలగట్టు చెరువులో తెదేపా నాయకుని ఆధ్వర్యంలో మట్టి అక్రమంగా తరలిస్తున్నారు అనే విషయం పైన సూర్య అధికారులను సంప్రదించగా ఆ మట్టిని మహానాడు కార్యక్రమం నిమిత్తమై తరలివస్తున్న శ్రేణులకు వాహన పార్కింగ్ మరియు భోజన వసతి నిమిత్తమై ఏర్పాటు చేస్తున్న మైదానం చదును కోసం వాడుతున్నామని మట్టి రవాణాకు తెదేపా నాయకుడు కేసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్కు ఎలాంటి సంబంధమూ లేదని నేషనల్ హైవే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేంద్రారెడ్డి సూర్యకు తెలిపారు.

## అనారోగ్యానికి గురైన వారికి ఆసరాగా చేయూత

**పాలకొండు రాజశేఖర్ రెడ్డి**



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీ ఎస్ వెంకటాపురం కాలనీలలో అనారోగ్యానికి గురై ఇబ్బంది పడుతున్న పలు కుటుంబాలను అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి సోమవారం పరామర్శించి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వైద్య ఖర్చుల కోసం 5000 రూపాయలను ఒక్కొక్కరికి అందజేశారు మలినేని పట్నం గ్రామానికి చెందిన వరికుంట పెంచలమ్మ పక్షవాతానికి గురవడంతో ఆమెను పరామర్శించి ఓదార్చి అండగా ఉంటానని ధైర్యంగా ఉండాలని వైద్యం కోసం ఆర్థిక సాయం అందజేశారు కోనేటిపల్లి కాలనీలో గంప అయ్యవారయ్య కుమారుడు ఇటీవలే కడుపు నొప్పితో ఆపెండెక్స్ వచ్చి ఆపరేషన్ చేయించుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న అతన్ని పరామర్శించి బాగోగులు అడిగి ఆర్థిక సాయం చేశారు పాలకొండు రాజశేఖర్ రెడ్డి కుంభగిరి గ్రామపంచాయతీలో చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రజలు పేర్కొంటున్నారు ప్రతి పంచాయతీలో కూడా ఇలాంటి నాయకుడు ఉండాలని కావాలని ప్రజల కోసం పరితపించే నాయకుడు మాకు ఇన్ని రోజులకు మా ముందుకు వచ్చాడని ఎస్ వెంకటాపురం కాలనీ ప్రజలు సంబర పడిపోతూ పాలకొండు రాజశేఖర్ రెడ్డిని హక్కున చేర్చుకుంటున్నారు.

# మహానాడుకు సర్వం సిద్ధం

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

రాయలసీమ జిల్లాల నడిబొడ్డున కడప వేదికగా తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా మహానాడు నిర్వహణకు సర్వం సిద్ధమైంది. ఈనెల 27,28,29న కడప నగర సమీపంలో జరిగే మహానాడు ప్రాంగణం ముస్తాబైంది. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమం... కార్యకర్తలకు పెద్దపీట వేయడంతో పాటు పలు చరిత్రాత్మక నిర్ణయాలకు వేదికగా నిలవనుంది. తొలిరోజు 27న పార్టీ ప్రతినిధుల సభ, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణతో పాటు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, మంత్రి లోకేశ్ ప్రతిపాదించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియామవళిలో సవరణలపై ప్రధాన చర్చ జరగనుంది. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. మంగళవారం ఉదయం 8.30 గంటలకు ప్రతినిధుల నమోదుతో పసుపు పండగ ప్రారంభమవుతుంది. అనంతరం ఫొటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరాలు ప్రారంభించనున్నారు. ఉదయం 10.45 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు వేదికపైకి చేరుకుంటారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. అనంతరం 'మా తెలుగు తల్లికి' గీతాలాపనతో మహానాడు లాంఛనంగా ప్రారంభమవుతుంది. ఆ తర్వాత పార్టీ కోసం పనిచేసి మృతిచెందిన కార్యకర్తలు, నేతలకు సంతాపం తెలియజేస్తారు. తర్వాత ప్రధాన కార్యదర్శి నివేదిక సమర్పిస్తారు. 11.30 గంటలకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్వాగతోపన్యాసం చేస్తారు. కోశాధికారి పార్టీ జమాఖర్చుల నివేదిక సమర్పిస్తారు. 11.50 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభోపన్యాసం చేస్తారు. అనంతరం టీడీపీ మౌలిక సిద్ధాంతాలపై చర్చించనున్నారు. స్వర్ణాంధ్ర సాధన, పార్టీ నిర్వహణ, మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ రూపొందించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియమావళిలో సవరణలపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. మండల స్థాయిలో మూడు విడతలు ఒకే పదవి చేసిన వారిని అంతకన్నా పెద్ద పదవికి పంపాలన్న నిర్ణయంతో పాటు పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. భోజన విరామం తర్వాత ఆరు సూత్రాల్లో మొదటిదైన కార్యకర్తే అధినేత, రెండోదైన యువగళంలో అంశంపై చర్చ జరుగుతుంది. మై టీడీపీ యాప్‌తో పాటు కార్యకర్తల సంక్షేమం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా చర్చిస్తారు. మొదటి రెండు రోజులు 23 వేల మంది పార్టీ ప్రతినిధులు హాజరుకానున్నారు. దానికి తగ్గట్టు భారీ జర్మన్ షెడ్‌తో వేదికను సిద్ధం చేశారు. వర్షం వచ్చినా తట్టుకునేలా అత్యాధునిక టెక్నాలజీతో దీన్ని నిర్మించారు. సభా వేదికపై పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, రాష్ట్ర నేతలు, ఇతర రాష్ట్రాలకు చెందిన ముఖ్య నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు దాదాపు 400 మంది వరకు కూర్చునే అవకాశం ఉంది. వేదిక కింద మిగిలిన పార్టీ ప్రతినిధులు కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. వేదిక మీద ప్రధానంగా 100 అడుగుల వెడల్పుతో భారీ ఎల్ఈడీ తెరను ఏర్పాటు చేశారు. సభా వేదికపై ఎవరు ప్రసంగించినా ప్రతినిధులందరికి కనిపించేలా చర్యలు తీసుకున్నారు. వేదిక కింద నాలుగు బ్లాక్‌లను ఏర్పాటు చేసి 10వేల మంది ప్రతినిధులు కూర్చునేలా సీట్ల ఏర్పాటు చేశారు. ఒక్కో బ్లాక్‌లో 2,500 మంది నుంచి 2,600 మంది కూర్చునే చర్యలు తీసుకుంటున్నారు. వీటి తరువాత మరో భారీ బ్లాక్‌ను ఏర్పాటుచేసి కొన్ని సీట్లు ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడి నుంచే నిలబడి సభను తిలకించే వారికి అవకాశం ఉంటుంది. వివిధ జిల్లాలు, రాష్ట్రాల నుంచే ప్రతినిధుల నమోదుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. ప్రత్యేక వాలంటీర్లను నియమించి అక్కడి నుంచి ప్రతినిధులకు కేటాయించిన బ్లాకులవైపు వారిని పంపే ఏర్పాటు చేస్తున్నారు. ఇక సమీపంలోనే భోజనశాల



ఏర్పాటు చేశారు. ఇందులో వీఐపీలకు, పార్టీ ప్రతినిధులకు, మీడియాకు వేరువేరుగా కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఒక ప్రతినిధుల సభ సమీపంలోనే ఫోటో ఎగ్జిబిషన్, రక్తదాన శిభిరాలు ఏర్పాటు చేస్తున్నారు. వీటికోసం ప్రత్యేక షెడ్లను నిర్మించారు. ఇక వేదిక సమీపంలోనే పురుషులకు, మహిళలకు వేరువేరుగా బాత్‌రూం సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక టాయిలెట్లను తెప్పించారు.

**ముస్తాబైన కడప..**

మహానాడు సందర్భంగా కడప మొత్తం పసుపుమయం అయింది. ఎటుచూసిన భారీ ఫ్లెక్సీలు, స్వాగత తోరణాలు, పసుపు జెండాలే కనిపిస్తున్నాయి. మహానాడు సభా ప్రాంగణం సమీపంలోని రింగ్‌రోడ్డు పూర్తిగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి ఫ్లెక్సీలతో నిండిపోయింది. భారీ స్వాగత తోరణాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు వెలిశాయి. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్‌కు స్వాగతం పలుకుతూ ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటయ్యాయి. ప్రధానంగా రాయచోటి-కడప, కడప-పులివెందుల, కడప-కర్నూలు ప్రధాన రహదారుల నుంచి మహానాడుకు వచ్చే దారులన్ని ఈ ఫ్లెక్సీలతో కొత్త శోభను సంతరించుకున్నాయి. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే ఆర్.మధవిరెడ్డి ఫ్లెక్సీలు భారీగా ఏర్పాటు చేశారు. కడప నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్, సంధ్యాసర్కిల్, ఐటీఐ సర్కిళ్ళు పూర్తిగా పసుపు తోరణాలతో నిండిపోయాయి. అదేవిధంగా మంత్రి మండిపల్లి రామప్రసాద్‌రెడ్డి పేరుతో కూడా పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు కనిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ జిల్లా చరిత్రలో మహానాడు నిర్వహణ ఒక మైలురాయిలా నిలిచిపోవడం ఖాయం. ఇక పార్కింగ్ సమస్య తలెత్తకుండా వేదికకు ఎదురుగా రోడ్డుకు మరోవైపు ఇప్పటికే మూడు వేల ఎకరాలను ప్రత్యేకంగా సిద్ధం చేశారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వీఐపీ వాహనాలకు, పార్టీ ఇతర నేతలకు ప్రత్యేకంగా బ్లాక్‌లు ఏర్పాటు చేశారు.

**భద్రతకు 5వేల మంది పోలీస్ బలగాలు..**

కాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు, మంత్రి నారాలోకేష్‌తో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇలా ప్రభుత్వ పాలనకు సంబంధించి వీఐపీలందరూ మూడు రోజుల పాటు కడపలోనే బస చేస్తుండటంతో వారి భద్రత పోలీస్ యంత్రాంగానికి సవాల్‌గా మారింది. ఇప్పటికే రాష్ట్ర డీజీపీ హరిష్‌కుమార్ గుప్తా కడపకు చేరుకుని పనులను పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ అశోక్‌కుమార్, సీఎం కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్‌లు పలు పర్యాయాలు ముఖ్యమంత్రి పర్యటించే మహానాడు ప్రాంగణాన్ని పరిశీలించారు. తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పోలీస్ బలగాలు పెద్ద ఎత్తున కడపకు చేరుకున్నాయి. వారికి విధుల విభజన కూడా పూర్తయింది. వారంతా వారికి కేటాయించిన స్థానాలకు చేరుకున్నారు. 5వేల మంది పోలీస్ బలగాలు బందోబస్తు నిర్వహిస్తున్నాయి.

## సైకిల్ యాత్రకు సంఘీభావం తెలిపిన రాష్ట్ర చీఫ్ విప్




పులివెందుల, మేజర్‌న్యూస్ : పెనుగొండ నియోజకవర్గం నుంచి సైకిల్ మీద కడప మహానాడుకు వెళ్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పులివెందుల రింగ్ రోడ్డు సర్కిల్ వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పులివెందుల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి లు ఘన స్వాగతం పలికి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారికి బిస్కెట్ ప్యాకెట్లు ,కూల్ డ్రింక్స్, వాటర్ బాటిళ్లు, అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి పార్టీ,చంద్రబాబు నాయుడు పై ఉన్న ప్రేమతో పెనుకొండ నియోజకవర్గం నుంచి ఈ సైకిల్ యాత్రను కొనసాగింస్తున్నామన్నారు. నేడు జరగబోయే మహానాడు కార్యక్రమంలో పాల్గొంటామని వారు తెలిపారు.


## యోగాతో మనిషికి సంపూర్ణ ఆరోగ్యం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** యోగా ద్వారానే మనిషికి సంపూర్ణ ఆరోగ్యం అని మున్సిపల్ కమిషనర్ డి.రాముడు అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో కమిషనర్ రాముడు ఆధ్వర్యం లో యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో యోగా గురువు వెంకట రామి రెడ్డి,మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్ పాల్గొన్నారు.మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్ మాట్లాడుతూ యోగా వల్ల మానసిక ప్రశాంతత తో పాటు శారీరిక వ్యాయామం కలుగుతుంది అన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం లో భాగంగా ప్రతి రాష్ట్రం లోనూ నెల రోజుల పాటు యోగా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ప్రతి ఒక్కరూ యోగా గురించి తెలుసు కోవాలని యోగా గురువు వెంకట రామి రెడ్డి అన్నారు.అనంతరం కొన్ని యోగా ఆసనాలు వేయించారు.

## బ్రహ్మం సాగర్ నుండి రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్‌కు పైప్ లైన్ ద్వారా వెళ్లే నీటి సరఫరాలో జరిగే వృధాను వెంటనే అరికట్టాలి

### మైదుకూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చాపాటి రామ సుధాకర్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రూపుదిద్దుకున్న ఈ పైప్ లైన్ బ్రహ్మంసాగర్ నుండి ఆర్టీపీపీ వరకు 70 కిలోమీటర్లు పొడవునా పైపులైనును1100 మిల్లీమీటర్ల దయాతో ఏర్పాటు చేశారుఅని మైదుకూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జాపాటి రామ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. రామ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అప్పట్లో 40 క్యూసెక్కుల నీటిని సరఫరా చేసేటట్లు ఏర్పాటు చేసినప్పటికీ ప్రస్తుతం నీరు చాలా ప్రాంతాల్లో వృధాగా పోతున్నది .ముఖ్యంగా మైదుకూరు నుండి ఆర్టిపిపి వరకు వివిధ చోట్ల పైప్ లైన్ లో లీకులు రావడం నీరు వృధాగా పోవడము నిత్య కృత్యమైనది. ఎన్నిసార్లు రిపేర్లు చేసినప్పటికీ మళ్లీ మొదటికే వస్తుంది. ఆర్ టిపిపి వారు దాదాపు నెలకు కోటి రూపాయల వరకు కరెంటు బిల్లు ఇతర నిర్వహణలకు ఖర్చు చేస్తున్నారు. కానీ ఈ నీటి వృధా సమస్యను ఆర్టిపిపి వారు పూర్తిగా అరికట్టలేకపోతున్నారు. రాయలసీమకి గుండెకాయ లాంటి ఈ థర్మల్ పవర్ ప్లాంట్ పై కూటమి ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆర్టిపిపికి నీటి సరఫరా చేయాలని అలాగే అంతవరకు నీటి వృధాను పూర్తిగా అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అని రామ సుధాకర్ రెడ్డి తెలిపారు.

## ఏపీ ఈఏపిసెట్-2025 పరీక్షకు.. గంటన్నర ముందే చేరుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప ప్రతినిధి-మేజర్‌న్యూస్ :** జిల్లాలో మహానాడు సభా కార్యక్రమాల నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నెల 27న ఏపి ఈఏపిసెట్-2025 పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 7.30గంటలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు జిల్లా కేంద్రం సమీపంలోని పబ్బాపురంలో మహానాడు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ (కెఓఆర్ఎం) కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్సెస్, కెఎస్ఆర్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మరియు కెఎల్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ కళాశాలల్లో ఏపి ఈఏపిసెట్-2025 పరీక్షలు జరుగనున్నాయి. "మహానాడు" నిర్వహించే వేదికకు సమీపంలో ఈ పరీక్షా కేంద్రాలు ఉన్నందున ... ఈఏపిసెట్-2025 పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.అయినప్పటికీ ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా పటిష్ట ఏర్పాట్లు చేసింది. అయితే పరీక్ష రాసే విద్యార్థులు ముందు జాగ్రత్తగా ఈ నెల 27వ తేదీ ఉదయం 7.30గంటలలోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సూచించారు. ఒకవేళ ఏదైనా ట్రాఫిక్ సమస్యలు ఎదురైతే.. జిల్లా పోలీసు యంత్రాంగం వారు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నెంబర్లు: 9121100531 (కమాండ్ కంట్రోల్), 9121100515 (ఎస్డీపివో కడప) కు కాల్ చేసి వారి సహాయం పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.ఈ నాలుగు పరీక్షా కేంద్రాలలో ఏపి ఈఏపిసెట్-2025 ప్రవేశ పరీక్ష ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించనున్న దృష్ట్యా సంబంధిత పరీక్షా కేంద్రాలు కేటాయించబడిన విద్యార్థులు ఏవిధమైన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కోకుండా, ఒత్తిడికి గురికాకుండా ఈ నెల 27వ తేదీ ఉదయం 7.30 గంటలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు.


## నైరుతి ప్రభావంతో వర్షాలు



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ఈ ప్రాంతంలో నైరుతి రుతుపవనాల రాకతో సోమవారం రాత్రి నుంచి వర్షం కురుస్తోంది అరేబియా, బంగాళాఖాతంలో ఏర్పడిన రెండు అల్పపీడనాలు సమాంతరంగా రావడంతో నైరుతి రుతుపవనాలు తొందరగా రాయలసీమలో విస్తరిస్తున్నాయని వాతావరణ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే కేరళ తీరా ప్రాంతాన్ని తాకిన నైరుతి రుతుపవనాల ప్రభావం మొదలైంది ఉదయం నుండి అడపాదడపాగ కురిసిన చినుకులు రాత్రికి మంచి వర్షం ప్రారంభమైంది గతంలో కురిసిన వర్షాలకు రైతులు సేద్యపుపనులు మొదలుపెట్టారు ట్రాక్టర్లతో ముమ్మరంగా వ్యవసాయపనులు చేపట్టారు వర్షం పడుతుండడంతో సేద్యపుపనులకు మరి కొద్ది రోజులు ఆలస్యం అవుతుందని రైతులు పేర్కొంటున్నారు ఈ ప్రాంతంలో వర్షాలపైనే రైతులు ఎక్కువగా ఆధారపడి ఉన్నారు ఖరీఫ్ కన్నా రబీపంటలపైనే రైతులు ఆసక్తి చూపుతారు.ఈ ఏడు మంచి వర్షాలు కురుస్తాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

## పైప్ లైన్ ద్వారా థర్మల్ పవర్ ప్లాంట్ కు వెళ్లే నీటి సరఫరాలో జరిగే వృధాను అరికట్టాలి

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ చాపాటి రామ సుధాకర్ రెడ్డి



**చాపాడు, మేజర్‌న్యూస్:** బ్రహ్మం సాగర్ నుండి రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్‌కు పైప్ లైన్ ద్వారా వెళ్లే నీటి సరఫరాలో జరిగే నీటి వృధాను వెంటనే అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ చాపాటి రామ సుధాకర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రూపుదిద్దుకున్న ఈ పైప్ లైన్ బ్రహ్మంసాగర్ నుండి ఆర్టీపీపీ వరకు 70 కిలోమీటర్లు పొడవునా 1100 మిల్లీమీటర్ల దయాతో ఏర్పాటు చేశారని అప్పట్లో40 క్యూసెక్కుల నీటిని సరఫరా చేసేటట్లు ఏర్పాటు చేసినప్పటికీ ప్రస్తుతం నీరు చాలా ప్రాంతాల్లో వృధాగా పోతుందన్నారు. ముఖ్యంగా మైదుకూరు నుండి ఆర్టిపిపి వరకు వివిధ చోట్ల పైప్ లైన్ లో లీకులు రావడం నీరు వృధాగా పోవడము నిత్య కృత్యమైనదని ఎన్నిసార్లు రిపేర్లు చేసినప్పటికీ మళ్లీ మొదటికే వస్తుందని ఆర్టిపిపి వారు దాదాపు నెలకు కోటి రూపాయల వరకు కరెంటు బిల్లు ఇతర నిర్వహణలకుఖర్చు చేస్తున్నా కానీ నీటి వృధా సమస్యను పూర్తిగా అరికట్టలేకపోతున్నారన్నారు. రాయలసీమకి గుండెకాయ లాంటి ఈ థర్మల్ పవర్ ప్లాంట్ పై కూటమి ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆర్టిపిపికి నీటి సరఫరా చేయాలని అలాగే అంతవరకు నీటి వృధాను పూర్తిగా అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.

## మృతదేహానికి నివాళులర్పించిన పాలకొండు రాజశేఖర్ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీ పరిధిలోని జి.కొత్తపల్లె గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన గుజ్జు యానాదయ్య 55సం. మేకలు కాపరిగా జీవనం సాగిస్తున్న అతడు ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో చనిపోయాడు వెంటనే సమాచారం తెలుసుకున్న అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి మృతుని నివాసం దగ్గరకు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు అనంతరం అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసానిచ్చారు అనంతరం పాలకొండు తిరుపాల్ రెడ్డి 5000 వేల రూపాయలను, కాలాస్త్రి రామసుబ్బారెడ్డి 5000వేల రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, రామదాసు, పాలయ్య, రాజారెడ్డి దేవరాజు, పరశురాముడు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు

## మహానాడుకు తరలి రండి



**కడప, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి, ప్రభుత్వ విప్ కడప శాసన సభ్యురాలు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి ఆధ్వర్యంలో కడప ఈనెల 27 28, 29వ తేదీన జరిగే భారీ బహిరంగ సభకు కడప నగరంలోని అన్ని డివిజన్ కమిటీ అధ్యక్షులు, నగర అనుబంధ సంస్థలు జిల్లా కార్యవర్గం రాష్ట్ర కార్యవర్గం కడప నగర ప్రజలు నందమూరి అభిమానులు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చి ఈ మహానాడు పండుగను విజయవంతం చేయవలసిందిగా మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కోరారు.

## లోక నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ

### భా.జ.పా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్



**వేంపల్లి, మేజర్‌న్యూస్:** భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించినట్లు నీతి అయోగ్ ప్రకటించడపై భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వేంపల్లి లో భాజపా నాయకులతో కలసి నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని గా మోడీ బాధ్యతలు స్వీకరించినపుడు ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న మన దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతి మార్గంలో పయనించి నాలుగో స్థానానికి చేరిందని చెప్పారు. మోడీ నాయకత్వంలో స్పష్టమైన లక్ష్యం తో భారత దేశం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో మౌలిక వసతులు, డిజిటల్ రంగాల్లో దేశం ఎంతో పురోగతి సాధించిందని చెప్పారు. 2047కల్లా వికసిత్ భారత్ గా అవతిరించేందుకు ఈ విజయం దోహద పడుతుందని అన్నారు. 13 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా 11సంవత్సరాలు ప్రధానిగా అంత్యోదయే లక్షంగా నరేంద్రమోడీ సూపరిపాలన అందిస్తున్నారని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ వల్ల ప్రజల్లో విశ్వాసాన్ని, ధైర్యాన్ని నింపారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి శివ శంకర్ రెడ్డి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ వేంపల్లి, వీరపునాయని పల్లె మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, తులసి నాయుడు, రంగారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, సురేష్ సునీల్ కుమార్, జగదీష్, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాలు లేక అవస్థలు పడుతున్న ప్రజలు

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వార్డు మెంబరు ముత్యాల ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలోని 7వ గ్రామ సచివాలయలాన్ని 17వ వార్డు మెంబరు ముత్యాల ఆంజనేయులు సందర్శించారు. అలాగే ఆధార్ కార్డు కేంద్రంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ కేంద్రాలను గ్రామ సచివాలయాల్లో ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ ఇక్కడి అధికారులు నిర్లక్ష్యం కారణంగా గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు కాలేదని తెలిపారు. ఆధార్ కేంద్రాలు లేక పోవడంతో ప్రజలు గ్రామ సచివాలయాల వద్దకు వెళ్లి ప్రదక్షిణలు చేస్తున్నారని తెలిపారు. గత కొన్ని రోజులుగా 7వ గ్రామ సచివాలయంలో ఆధార్ కేంద్రం పని చేయలేదని నోటిసు బోర్డును కంప్యూటర్ కు జోడించడం శోచనీయం అన్నారు. అధికారులు మాత్రం అదిగో ఇదిగో అంటూ ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయడంలో పట్టి పట్లనట్లు కాలయాపన చేస్తున్నారని చెప్పారు. వేంపల్లెలో ఒక ప్రయివేటు సెంటర్ లో మాత్రమే ఆధార్ కేంద్రం ఉండడంతో ఆధార్ నిర్వాహకుడు చెప్పిన విధంగా ప్రజలు నడుచుకోవల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు.

ఫారం నెం. URC.2

కంపెనీల చట్టం, 2013 లోని అధ్యాయం XXI లోని పార్ట్ I కింద రిజిస్ట్రేషన్ గురించి నోటీసు ఇచ్చే ప్రకటన [కంపెనీల (రిజిస్టర్ చేయడానికి అధికారం) నియమాలు, 2014 లోని సెక్షన్ 374 (బి) మరియు నియమం 4 (1) ప్రకారం]

1. కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 366 లోని సబ్-సెక్షన్ (2) ప్రకారం, దీని నుండి పదిహేను రోజుల తర్వాత కానీ ఇకపై ముప్పై రోజుల గడువు ముగిసేలోపు, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), ప్లాట్ నం. 6,7,8, సెక్టార్ 5, IMT మనేసర్, జిల్లా గుర్గావ్, హర్యానా-122050 లోని రిజిస్ట్రార్‌కు దరఖాస్తు చేసుకోవాలని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. M/s.SIDDARTHA CONSTRUTIONS ఒక భాగస్వామ్య సంస్థను కంపెనీల చట్టం 2013 లోని చాప్టర్ XXI లోని పార్ట్ I కింద, షేర్ల ద్వారా పరిమితం చేయబడిన కంపెనీగా నమోదు చేసుకోవచ్చు.


2. కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:
రోడ్డు పనులు, కాలువ పనులు, భవనాల నిర్మాణం, వంతెనలు మరియు రైలు పనులు మొదలైన నిర్మాణ స్వభావం గల అన్ని రకాల కాంట్రాక్టు పనుల వ్యాపారాన్ని మరియు అనుబంధ స్వభావం గల మరియు భాగస్వాములు ఎప్పటికప్పుడు అంగీకరించే ఏదైనా ఇతర వ్యాపారాన్ని కొనసాగించడం.

3. ప్రతిపాదిత కంపెనీ యొక్క ముసాయిదా మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని H.No.4-14-44-4, కడప మెయిన్ రోడ్, పులివెందుల, YSR కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 516390 వద్ద ఉన్న కార్యాలయంలో తనిఖీ చేయవచ్చు. 4. ఈ దరఖాస్తుపై అభ్యంతరం వ్యక్తం చేసే ఎవరైనా తమ అభ్యంతరాన్ని సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), ప్లాట్ నెం.6,7,8, సెక్టార్ 5, IMT మనేసర్, జిల్లా గుర్గాన్ (హర్యానా), పిన్ కోడ్-122050 వద్ద ఉన్న రిజిస్ట్రార్‌కు ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోపు లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. దాని రిజిస్టర్డ్ ఆఫీసులో కంపెనీకి కాపీతో పాటు.

ఈ తేదీ మే 26, 2025.
దరఖాస్తుదారుల పేర్లు:
Sd/- సిద్ధ రెడ్డి తుమ్మల
Sd/- శ్రీ సుధ తుమ్మల

# మహానాడుకు ప్రొద్దుటూరు నుండి భారీ జన సమీకరణ

## ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మహానాడుకు ప్రొద్దుటూరు నుండి భారీ జన సమీకరణ చేశామని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్లాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 27, 28, 29 తేదీలలో జిల్లా కేంద్రమైన కడప నగరం సమీపంలోని కమలాపురం నియోజకవర్గం పబ్బాపురం గ్రామంలో నిర్వహించే మహానాడుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, వేడుకగా మహానాడు జరగనున్నదని వివరించారు. ప్రొద్దుటూరు నుండి 300 బస్సులు, 200 కార్లు, 2000 మోటర్ బైక్ ల ద్వారా తరలించనున్నామన్నారు. 29వ తేదీ ఇక్కడి నుండి బయలుదేరి వెళ్లనున్నామన్నారు. మహానాడు విజయవంతం చేయటానికి 25 వేల మంది ఇక్కడినుండి సమీకరించామన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున మహానాడుకు తరలిరావాలన్నారు. నేటి ప్రతినిధుల సభ, 29వ తేదీన భారీ బహిరంగ సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రొద్దుటూరులో తనకు వచ్చిన మెజారిటీకి సమానమైన జనాన్ని మహానాడుకు తరలించనున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల వారికి కూడా ట్రాన్స్పోర్ట్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. 60వేల టిడిపి సభ్యత్వాలు ప్రొద్దుటూరు లో వున్నాయన్నారు. టిడిపి సభ్యత్వం పొందిన వారు తమ ఐడి కార్డు చూపించిన కడపడు వెళ్ళే బస్సులు ఆపి వారిని ఎక్కించుకుంటామన్నారు. ఉమ్మడి కడప జిల్లాలో 7 స్థానాలు టీడీపీ గెలుపొందిందన్నారు. ఇది చరిత్రలో నిలిచిపోనున్న మహానాడు, కావున నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరుతున్నామని ఎమ్మెల్యే వరద పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇ.వి. సుధాకర్ రెడ్డి, జబీవుల్లా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే

## యోగ శిక్షకులు డాక్టర్ వెంకటేశ్వర్లు



చెన్నూరు మేజర్ న్యూస్: మండలంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా ఏఎన్ఎంలు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బందికి ప్రభుత్వం నిర్వహిస్తున్న శిక్షణ తరగతులలో భాగంగా శ్రీ కృష్ణ యోగ కేంద్రం యోగ శిక్షకులు డా.వెంకటేశ్వర్లు సోమవారం యోగాసనాలు వేయించారు. ఆయన మాట్లాడుతూ మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన చేతుల్లోనే ఉందని ప్రతి రోజు యోగ చేస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటా మన్నారు. పలు యోగాసనాలు వేయించారు. కార్యక్రమము లో సచివాలయ పంచా యతీ కార్యదర్శులు, డ్వాక్రా గ్రూప్ మెంబర్లు, ఉపాధి సిబ్బంది, మహిళా పోలీసు, వెల్ఫేర్ అసిస్టెంట్, ఏఎన్ఎం, వెలుగు సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది యోగాలో పాల్గొన్నారు.

# యోగాతో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించు కోవచ్చు

## బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

బద్వేల్ మేజర్ న్యూస్ యోగా ద్వారా శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించు కోవచ్చుఅని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు యోగాంధ్ర 2025 ప్రచారం లో భాగంగా మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి అధ్యక్షతన పురపాలక కార్యాలయం వద్ద సోమవారంయోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి గారు మాట్లాడుతూ యోగా అనేది ఒక వ్యక్తి తన శరీరానికి, మనసుకు మరియు ఆత్మకు సంబంధించిన సమతుల్యతను సాధించడం, అంతిమంగా ఆనందం పొందడంతో పాటు శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించడానికి సహాయ పడుతుందన్నారు. ఒత్తిడిని తగ్గించడానికి మానసిక స్పష్టతను పెంచడానికి సహాయపడుతుందన్నారు. అనంతరం యోగ ట్రైనర్ అమరనాథ్ రెడ్డి



సూచనల ప్రకారం యోగ సాధన చేశారు. కార్యక్రమంలో మునిసి పల్ కార్యాలయ సిబ్బంది మరియు సచివాలయం సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఏపీఓ




చెన్నూరు మేజర్ న్యూస్: చెన్నూరు మండలంలోని రాచినాయపల్లి గ్రామంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను సోమవారం ఏపీఓ శైలజ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచుకోవడం తోపాటు ఫీల్డ్ అసిస్టెంట్లును తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.ప్రతిరోజు ఉపాధి కూలీలకు కనీస వేతనం పడేటట్లుగా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించడం జరుగుతుందన్నారు. పని కావాల్సిన కూలీలు తప్పకుండా పనులకు పోవాలని చెప్పారు.

# లింగాల ఎంపీడీవో కార్యాలయంలో యోగా నిర్వహించారు




లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో యోగ తరగతులు నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండల సభా భవనంలో నిర్వహించిన తరగతుల్లో ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, హాస్పటల్ సిబ్బంది, హై స్కూల్ ఉపాధ్యాయులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ప్రతి సచివాలయ పరిధిలో ప్రజలందరిని యోగాంధ్రలో భాగస్వాములు చేయాలని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ఈ యోగా తరగతుల వల్ల ఆరోగ్యపరంగా గ్రామస్తు లలో అవగాహన పెంచాలని, సచివాల సిబ్బందికి ఎంపీడీవో శ్రీని వాసరెడ్డి వివరించారు. విశాఖపట్నంలో జూన్ 21న నిర్వహించబోయే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మే 21 నుండి జూన్ 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర 2025 పేరుతో యోగా మాసం ప్రారంభమైంది. ముఖ్యమంత్రి లక్ష్యం ం కనీసం రెండు కోట్ల మందిని యోగా లో భాగస్వామ్యం చేయడం. తన లక్ష్యమని ఆయన అన్నారు.

# అన్ని దానాలలో విద్యాదానం మిన్న



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: అన్ని దానాలలో విద్యాదానం మిన్న అని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గజ్జల వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. స్థానిక రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయం నందు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్లో సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే విశిష్ట స్థానం సాధ్యమన్నారు. తల్లిదండ్రుల తర్వాత మంచి స్నేహితుడే మిన్న అన్నారు. అనంతరం జిరాఫీ చెస్ కోచ్లు నాగార్జున, అరవింద్ విద్యార్థులకు జిరాఫీ చెస్, క్యారమ్ బోర్డు ఆడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున 4,12,500 చెక్కు పంపిణీ




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున కడప జిల్లా కలెక్టర్ 4,12,500 చెక్కును సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిడి ద్వారా సోమవారం ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాలరెడ్డి చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేవరదరాజుల రెడ్డి మాట్లాడుతూ దీక్షిత కుటుంబానికి చెప్పిన విధంగానే ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. నిందితుని కఠినంగా శిక్షించే వరకు వదిలే పెట్టే ప్రసక్తే లేదన్నారు. పిల్లలు లేనప్పుడు తల్లిదండ్రుల బాధ వర్ణాతిమన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు అశోకు, గంగయ్య, మనోహర్, మాణిక్య రావు, మణి, చిన్నా, నేసే రవి ప్రకాష్ పాల్గొన్నారు.

## పిచ్చికుక్కకాటుకు గురైన బాధితులను పరామర్శించిన కమీషనర్

బద్వేల్ మేజర్ న్యూస్..బద్వేల్ పట్టణంలో నిన్న సాయంత్రం నుండి ఈరోజు ఉదయం వరకు కుక్క హల్ చల్ చేసి ఆ పలువురిని గాయపరచడం జరిగింది విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి వారిని ఈరోజు బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి ఆసుపత్రి సూపరిండెంట్ డా.సుబ్బారెడ్డితో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పిచ్చికుక్క కూరగాయల మార్కెట్ దగ్గర ఒక వృద్ధ మహిళను గాయపరచగా మునిసిపల్ కమీషనర్ ఆమెను స్వయంగా ఆసుపత్రికి తీసుకువచ్చి అడ్మిట్ చేయించార. అనంతరం పిచ్చికుక్క దాడిలో గాయపడిన బాధితులనుపలకరించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం కొండుగారి పల్లె గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి పోరుమామిళ్ల మడలంలోని కొండుగారి పల్లె గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి అవసర నిమిత్తమై చిన్నారెడ్డి పేటకు వెళుతుండగా మార్గమధ్యంలో పులివీడుకు వెళ్లే రహదారి వద్ద క్యాంపర్(బొలెరో) ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో వెంకటరెడ్డి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అనంతరం శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోరుమామిళ్ల



ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం


## చంద్రబాబుది అద్భుతమైన పాలన ... ప్రభుత్వ చీఫ్ విప్ ,జీవి ఆంజనేయులు



పులివెందుల మేజర్ న్యూస్ కడపలో నేటి నుండి మూడు రోజులు జరిగే పసుపు పండగను విజయవంతం చేయాలని, చంద్ర బాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అంతేకాకుండా పాలన అద్భుతమైన పాలన అని, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యే జగదీశ్వరి , పల్లా శ్రీనివాసరావులు అన్నారు. సోమవారం ఆయన పులివెందుల టిడిపి కార్యాలయంలో నియోజక వర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ 29వ తేదీన జరిగే బహిరంగ సభకు లక్షలాది మంది ప్రజలు వస్తున్నారన్నారు. పులివెందుల నియోజకవర్గం నుండి 15వేలపైన జనాలు మహానాడు కార్యక్రమానికి పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆధ్వర్యంలో తరలివస్తున్నా రన్నారు. ఎంతోమంది నిరుపేదలను చదివించిన ఘనత నరా లోకేష్ ది అన్నారు. తెలుగుదేశం పార్టీలో హత్యలకు గురి చదివించుకునేం దుకు స్తోమత లేక ఉన్నవారికి ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఎంతో మందిని చదివించడం జరిగిందన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుది అన్నారు. ఈరోజు ప్రతి ఎకరాకు రైతులకు నీరు అందుతుంది అంటే అది చంద్రబాబు నాయుడు ఘనత అన్నారు. నారా లోకేష్ నిర్వహించిన యుగళం పాదయాత్రతో ప్రభుత్వ అధికారంలోకి వచ్చిందన్నారు. గ్రామాలలో ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఉన్నారన్నారు. మహానాడుకు తరలి వెళ్లేందుకు గ్రామాలలో ప్రజలు ఉత్సాహంగా ఉన్నారన్నారు. బీటెక్ రవి ఆధ్వర్యంలో 20,000 మందికిభోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నారా లోకేష్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇవ్వాలని టిడిపి శ్రేణులు కోరుకుంటున్నాయని, 29వ తేదీ జరిగే బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి నారా లోకేష్ ను వర్కింగ్ ప్రెసిడెంట్ ను చేయడం ఖాయమన్నారు.

## యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం

### ఎంపీడీవో కృష్ణమూర్తి



సింహాద్రిపురం మేజర్ న్యూస్ యోగ చేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం, ప్రతి ఒక్కరూ ఉదయాన్నే లేచి కాలకృత్యాలు తీర్చుకొని అర్ధగంట పాటు యోగ చేస్తే ఎలాంటి జబ్బులు దరి చేరవని ఎంపీడీవో కృష్ణమూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జూన్ 21న విశాఖ-భీమిలి బీచ్ రోడ్డువేదికగా లక్షమందితో యోగా నిర్వహిస్తున్నారని,ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు.ప్రతి ఇంటిని యోగమయం చేయాలనే ప్రధానమంత్రి పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చినట్లు ఆయన తెలిపారు.

## ఎరుకల నాంచారమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు



తొండూరు మేజర్ న్యూస్ తొం డూరు మండలం ఇనగలూరు గ్రామంలోని నాంచారమ్మ ఆలయ 12 వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమ వారం నాడు ఘనంగా జరిగాయి. ఆలయం లో అమ్మవారిని ప్రత్యేకంగా ఆలకరించి పూజలు నిర్వహించారు. భక్తుల పాలిట కొంగు బంగారంగా అమ్మవారు నిలిచారు అని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ వేడుకలలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులతో ఏర్పాటు చేసిన కోలాటం ఆకట్టుకున్నది.

## ముఖ్యమంత్రి గారూ! వైయస్సార్ కడప జిల్లా సమస్యల మీద దృష్టి పెట్టండి

### విజయ జ్యోతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు



**కడప ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** జిల్లాలో అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ముఖ్యంగా **బద్వేల్ నియోజకవర్గం:** సగిలేరు ప్రాజెక్టు ద్వారా బద్వేల్ చెరువు కు నీరు చేరేలా ఏర్పాట్లు చేయాలి, సోమశిల లిఫ్ట్ ప్రాజెక్ట్ ద్వారా 1 టీఎంసీ నీరు బద్వేల్ చెరువు కు అందించాలి, బద్వేల్లో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి, పోరుమామిళ్ల ప్రధాన రోడ్డు పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేయాలి, కలసపాడు రాచేరు అభివృద్ధి చేయాలి, టీ.సల్లగిరిగెలలో ఉన్న జిల్లా హరిజన డెవలప్మెంట్ కార్పొరే షన్ మిగులు భూములలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిం చాలి, కాసిరెడ్డి నాయన జ్యోతిక్షేత్రం లో కట్టడాలు కూటమి ప్రభుత్వం కూల్చివేసిన స్థలంలో భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా త్వరగా పునర్నిర్మాణం చేయాలి. **జమ్మలమడుగు నియోజకవర్గం:** విభజన చట్టం ప్రకా రం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యం లో ఏర్పాటు కావలసిన ఉక్కు కర్మాగారం ఏర్పాటు కాలేదు. స్టీల్ ప్లాంట్ పనులను తక్షణమే ప్రారం భించాలి, మైలవరం టెక్స్టైల్ పార్క్ ప్రారంభించాలి, జి.ఎన్.ఎస్.ఎస్. ఆర్%ఉ%ఆర్ పరిహారాన్ని విడుదల చేయాలి, పెద్దముడియం మండలంలోని రాజోలు ప్రాజెక్టును పూర్తి చేయాలి, పెద్ద దుద్యాలలో పర్యావరణం నిబంధనలకు వ్యతిరేకంగా కొనసాగుతున్నజి.ఎం కెమి కల్ ప్లాంట్ను తొలగించాలి, ముద్దనూరు మండలంలోని దేనేపల్లి, బడుగు వారి పల్లి, ఆరవేటి పల్లి, చిన్నదుద్యాల, పెద్ద దుద్యాల గ్రామా లకు గాలేరు నగరి సుజల స్రవంతి ద్వారా నీరు అందించాలన్నారు. **కడప అసెంబ్లీ నియోజకవర్గం:** కడప-రాజంపేట మధ్య ఐటీ కారిడార్ను అభివృద్ధి చేయాలి, కడప నుండి ముంబై, ఢిల్లీ, బెంగళూరు వరకు విమాన సర్వీసులు ఏర్పాటు చేయాలి, కడప విమా నాశ్రయంలో నైట్ ల్యాండింగ్కు అనుమతి ఇవ్వాలి, కడప - రాజం పేట - కోడూరు - రేణిగుంట జాతీయ రహదారి పనులు మొదలు కాలేదు.వేగంగా పూర్తిచేయాలి, కేంద్ర ప్రభుత్వం కొప్పర్తి పారిశ్రామిక వాడకు రు 250 కోట్ల తో ఎం ఎస్ ఎం ఈ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేయగా టిడిపి కూటమి ప్రభుత్వం దీనిని అమరావతికి తరలిస్తూ 24-9-2024న జీవో జారీ చేసింది. ప్రజాగ్రహానికి భయ పడి ఆ ప్రయత్నం తాత్కాలికంగా విరమించుకుందన్నారు.

## మోడల్ డీఎస్సీ జయప్రదం చేయండి : డివైఎఫ్ఐ

జమ్మలమడుగు మేజర్ న్యూస్: డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 28 న మోడల్ డీఎస్సీ జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మైల వరం నందు శివకుమార్ మాట్లాడుతూ డివైఎఫ్ఐ పోరాట ఫలితంగా రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ సాధించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యం లో మోడల్ డీఎస్సీ నిర్వహిస్తున్నామని అన్నారు.మోడల్ డీఎస్సీ పేపర్ ను ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు చేత తయారుచేయబడుతుందని అన్నారు. రాబోవు డీఎస్సీ పరీక్షకు ఈ మోడల్ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఎస్జీటీ అభ్యర్థుల కు మాత్రమే పరీక్ష నిర్వహిస్తున్నా మని అభ్యర్థులు గమనించాలని తెలిపారు. జిల్లా ఎంట్రీ ఫీజు 50 రూపాయలు అన్నారు. జిల్లా లోని అభ్యర్థులు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ డీఎస్సీ పరీక్ష ను సద్వినియోగం చేసు కోవాలని అన్నారు. సంప్రదించాల్సిన నెంబరు జిల్లాలో కడప. 9912758515, 996664330, ప్రొద్దుటూరు 8008087023, బద్వేలు 905941422, 7799 506227, జమ్మలమడుగు 9912758515, నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు.

## వెంకట్‌రెడ్డి మృతదేహానికి నివాళు లర్పించిన ఎమ్మెల్సీ, జడ్పీ ఛైర్మన్



పోరుమామిళ్ల మేజర్ న్యూస్. పోరుమామిళ్ల మండలం కొండు గారి పల్లె గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ పెద్దిరెడ్డి వెంకటరెడ్డి చెన్నారెడ్డిపేట వద్ద సోమవారం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. వెంకట్ రెడ్డి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా క్యాంపర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి మరియు జిల్లా పరిషత్ ఛైర్మన్ రామ గోవిందరెడ్డి లు వారి స్వగృహానికి వెళ్లి వెంకటరెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ రాళ్లపల్లి నరసింహులు రవిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు




# విద్యతోనే బిసిల అభివృద్ధి సాధ్యం

## రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: విద్యతోనే బిసిల అభివృద్ధి సాధ్యమని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య తెలిపారు. సోమవారం స్థానిక మైదుకూరు రోడ్డు లోని కెసిపి రెసిడెన్సీ నందు జాతీయ బిసి సంక్షేమ సంఘం, ప్రొద్దుటూరు బిసి సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బిసిల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు బిసిలలో చైతన్యం వుందన్నారు. బిసి లందరూ విద్య వైపు మొగ్గు చూపాలన్నారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమన్నారు. తన చిన్నతనంలో విద్యారంగంలో బిసిలు తక్కువగా వుండే వారని, తాను చిన్ననాటి నుండే బిసి, ఎస్సీ, ఎస్టీల హాస్టల్, స్కాలర్షిప్, ఫీజు రీఎంబర్స్మెంట్ కోసం పోరాడిన వ్యక్తి నని గుర్తు చేశారు. ప్రస్తుతం బలమైన బిసి వాదాన్ని సృష్టించామని, తెలంగాణలో త్వరలోనే అన్ని రాజకీయ పార్టీలు బిసి ముఖ్యమంత్రి అని, ఆంధ్ర ప్రదేశ్ లో బిసి లకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేయడం జరుగుతోందని వివరించారు. రాజకీయాలకతీతంగా పోరాడి బిసిలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ సాధించాలని పిలుపునిచ్చారు. కులగణనను, దేశ వ్యాప్తంగా బిసి ఉప కులాల వర్గీకరణ సాధించిన రీతిలోనే రిజర్వేషన్లు సాధిస్తామని వివరించారు. ఈ సందర్భంగా జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాలకృష్ణ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి గా రమేష్ రాజు, జిల్లా యువజన అధ్యక్షునిగా శివ నారాయణ యాదవ్, మహిళా అధ్యక్షురాలుగా గోగుల లక్ష్మిదేవి, జిల్లా యూత్ సెక్రటరీ జనరల్ గా కత్తి విజయకుమార్ ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై. నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు నూకానమ్మ, బిసి నాయకులు తాతారావు దాసరి, విరూపాక్ష స్వామి, ప్రొద్దుటూరు బిసి నాయకులు రమణ రాజు, సందు శివ నారాయణ, డాక్టర్ సోమా లక్ష్మీనరసయ్య, 3160 రోటరీ గవర్నర్ సిఏ సాధు గోపాలకృష్ణ, జిల్లా లోని జాతీయ బిసి సంక్షేమ సంఘం నాయకులు, ప్రొద్దుటూరు బిసి సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.



# మహా పండుగను విజయవంతం చేయండి



తొండూరు మేజర్ న్యూస్ కడప నగరంలో మొట్టమొదటిసారిగా మహానాడు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి శ్రేణులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొండూరు మండలంలో నిర్వహించిన సభలో శ్రేణులు మాట్లాడుతూ ఈనెల 27, 28, 29న కడపలో నిర్వహించే మహానాడు సన్నహాల్లో భాగంగా పులివెందులలో నియోజకవర్గం తొండూరు మండల హెడ్ క్వార్టర్ లో తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి, తొండూరు మండల టీడీపీ పరిశీలకుడు మారెడ్డి జయ భరత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులుతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. మహానాడుకు అందరు హాజరయ్యి ఈ మహానాడు పండుగను జయప్రదం చేయాలని తొండూరు మండల టీడీపీ నాయకులను,కార్యకర్తలను కోరడమైనది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

## తహసిల్దార్ అక్బల్ బాషా



దువ్వూరు, మేజర్ న్యూస్ : మండ ల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని తహసిల్దార్ అక్బల్ బాషా మండల అధికారులను ఆదేశించారు. సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరి ష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ అక్బర్ బాషా, ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అయనమాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి వారికి న్యాయం చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పని సరిగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు వివిధ రకాల అర్జీలు అందించారు. వీటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని మండల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సౌజన్య, ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీనారా యణ,వీఆర్వోలు పాల్గొన్నారు.

# మహానాడుకు మైనారిటీ సోదరులు తరలిరావాలి

## రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా



పులివెందుల మేజర్ న్యూస్ ఈనెల కడపలో 27, 28, 29వ తేదీల్లో జరిగే మూడు రోజుల పసుపు పండగకు మైనారిటీ లు సోదరులుతరలిరావాలని రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా పిలుపు నిచ్చారు. అన్న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా జరుపుకునే పండుగ మహానాడు నాడు అన్న ఎన్టీఆర్ పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం స్థాపించిన పార్టీ తెలుగు దేశం పార్టీ. అన్న ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన 6 నెలలోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత అన్న ఎన్టీఆర్ కె దక్కుతుంది. అదే వరవడిని కొనసాగిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ,అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టించిన ఘనత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దక్కుతుంది, అభివృద్ధి అంటే గుర్తొచ్చేది బాబే. ఐటి మరియు అనేక పరిశ్రమలు స్థాపించిన విజన్ ఉన్న గొప్ప నాయకుడు, అమరావతి సృష్టికర్త చంద్రబాబు అలానే 20 19 వైసీపీ పాలనను అంతం అందించటానికి సాగిస్తే పాద యాత్ర లేదంటే దండయాత్ర అని యువగలం పాద యాత్రతో చరిత్ర సృష్టించి తనను తాను నాయకుడిగా మలచుకొని పార్టీకి కార్యకర్తలకి అండగా ఉంటూ కార్య కర్తలే నా కుటుంబం అంటూ ముందుకు నడుస్తూన్న యువ నాయకుడు లోకేష్ . దేశంలో ఏదైనా సెక్యులర్ పార్టీ ఉందంటే అది తెలుగుదేశం పార్టీ అని పార్టీ స్థాపించిన నుంచి మైనార్టీలు పార్టీకి అండగా ఉన్నారు, 2019-2024 జగన్ అరాచక పాలనలో మైనారిటీలు తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నారు 2024లో పార్టీ అధికారం రావ డానికి మైనార్టీల కృషి ఎంతో ఉందిని ఇక ముందు కూడా పార్టీకి అండగా ఉంటారు అని మైనారిటీ సోదరులందరూ కలిసి పెద్ద ఎత్తున మహానాడుకు తరలి రావాలని ఈ పసుపు పండగా మహానాడును జయప్రదం చేద్దామని ఈ సందర్భంగా మహబూబ్ భాషా పిలుపునిచ్చారు.



# ధ్యానంపై ధ్యాస పెట్టండి

## ఎంఈవో -2 వంశీకృష్ణ

చాపాడు మేజర్ న్యూస్ : వేసవి విజ్ఞాన శిబిరాలలో భాగంగా 24 వరోజు సోమ వారం చాపాడు మండల శాఖ గ్రంధాలయంలో మండల విద్యాధికారి-2 వంశీకృష్ణ విద్యార్థులకు ధ్యానం గురించి వివరించి చెప్పడం జరిగినది. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ ధ్యానం పైన ధ్యాస పెట్టాలని ధ్యానం అంటే మనస్సును ప్రశాంతంగా ఉంచడమని ఇది మానసిక శారీరక ప్రయోజనాలను అందించే ఒక ప్రక్రియ అన్నారు. ధ్యానం ద్వారా ఒత్తిడి, ఆందోళన నొప్పిని తగ్గించవచ్చునని అలాగే మనసును ప్రశాంతంగా ఉంచుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో నక్కలదిన్నె బీడీసీ రవిశంకర్ రెడ్డి మండల గ్రంధాలయ అధికారి శివశంకర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



# మండల సచివాలయ సిబ్బంది యోగాసనాలు

ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్:

ఎర్రగుంట్ల మండలం ఎంపీడీవో సభా భవనం నందు ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా పరిషత్ సిబ్బంది సచివాలయ సిబ్బందితో యోగాసనాలు వేయించారు సోమవారం యోగ శిక్షకుడు ఉద్యోగుల సిబ్బందితో యోగా చేయించారు. ఈ కార్యక్రములో సచివాలయ పంచాయతీ కార్యదర్శులు, డ్వాక్రా గ్రూప్ మెంబర్లు, ఉపాధి సిబ్బంది,మహిళా పోలీసు, వెల్ఫేర్ అసిస్టెంట్, ఏఎన్ఎం, వెలుగు సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు. మండల వివిధ శాఖల అధికారులు కిందిస్థాయి సిబ్బంది పాల్గొన్నారు

# ఉత్సాహంతో ఉరకలేస్తున్న తెలుగు తమ్ముళ్లు

## పదివేల మందితో మహానాడుకు

పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్. మండలంలోని ప్రతి పంచాయతీ నుండి దాదాపు పదివేల మందితో రంగ రంగ వైభవంగా జరగబోతున్న మహానాడు కార్యక్రమానికి తెలుగు తమ్ముళ్లు తరలి వెళుతున్నట్లు పెండ్లిమర్రి మండలం కమిటీ ఓ ప్రకటనలో పేర్కొంది.... మొట్టమొదటిసారిగా పార్టీ పండుగ అయిన మహానాడును కడప నగరంలో ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందని పలువురు నాయకులు ఉత్సాహంగా పేర్కొన్నారు.. ముఖ్యంగా కమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి పలువురు పార్టీ పెద్దల తో,, నాయకులతో కలిసి అహర్నిశలు కష్టపడుతూ, మహానాడు పండుగను దిగ్విజయంగా పూర్తి చేయాలన్న సంకల్పంతో శ్రమిస్తూ ఉండటం గమనార్హం. ఇక తెలుగు తమ్ముళ్లు కమలాపురం నియోజకవర్గం నుండి దాదాపు 70 వేల మంది హాజరవుతారని, సౌమ్యుడు, మితభాషి, మృదు స్వభావం కల శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి పై ప్రజల్లో గల ప్రేమాభిమానాలే ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చని పలువురు పార్టీ నాయకులు , కార్యకర్తలు పేర్కొనటం విశేషం.

# గిన్నిస్ రికార్డుపై ఎల్ఐసి సిబ్బంది సంబరాలు

## ఎల్ఐసి పై విశ్వాసానికి, ఏజెంట్ల సిబ్బంది సత్తాకు ఇది ప్రతీక

## గిన్నిస్ బ్యానర్ ఆవిష్కరించిన కడప ఎస్డిఎం రవికుమార్




కడప సిటీ మేజర్ న్యూస్ 2025 జనవరి 20న ఒక్కరోజులో అత్యధిక పాలసీలు సేకరించిన జీవిత బీమా సంస్థగా ప్రపంచ రికార్డు సాధించడం ఎల్ఐసి ఏజెంట్ల సత్తాకు, సిబ్బంది నిబద్ధతకు, కస్టమర్ల నమ్మకానికి ప్రతీక అని ఎల్ఐసి, కడప డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.కె. ఆర్.వి రవికుమార్ అన్నారు. స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయ ఆవరణలో గిన్నిస్ రికార్డు బ్యానర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో, ప్రపంచంలో ఎన్నో జీవిత బీమా సంస్థలు ఉన్నప్పటికీ, ఎల్ఐసి మాత్రమే చైర్ పర్సన్ సిద్ధార్థ మహంతి గారి పిలుపు మేరకు ఈ అరుదైన సంచలనాన్ని సృష్టించడం గర్వకారణం అని అన్నారు. ఆరోజు దేశవ్యాప్తంగా 4,52,839 మంది ఏజెంట్లు 5,88,107 పాలసీలు సేకరించడంతో ఈ అపూర్వమైన రికార్డు సృష్టించడం సాధ్యమైందని అన్నారు. ఈ గిన్నిస్ రికార్డుకు సంబంధించిన ధ్రువ పత్రాన్ని ఆ సంస్థ ప్రతినిధులు మే 24న ముంబైలో ఎల్ఐసి సీఈవో సిద్ధార్థ మహంతి గారికి అందజేశారని అన్నారు. సాధించిన దానితో సంతృప్తి చెందకుండా కస్టమర్లకు మరింత అంకితభావంతో సేవలందించాలని, కడప డివిజన్ మరిన్ని రికార్డులు సాధించే దిశగా ఈ ఆర్థిక సంవత్సరంలో పనిచేద్దామని పిలుపునిచ్చారు.

# సిపి బ్రౌన్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

## సీఎంకు జానమద్ది బహిరంగ లేఖ

కడప టౌన్ మేజర్ న్యూస్ : సి.పి బ్రౌన్ జయంతిని అధికారికంగా జరిపేలా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని సిపి బ్రౌన్ గ్రంథాలయం సలహా మండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్ కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాసిన బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ విషయమై ముఖ్య మంత్రికి చివరి ప్రయత్నం గా బహిరంగ లేఖ రాస్తున్నట్లు చెప్పారు. కడపలో 1995 నవం బర్ 29న పద్మశ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సమక్షంలో అప్పటి సీఎం చంద్రబాబు గ్రంథాలయాన్ని ప్రారంభించారని తెలిపారు. నాటినుండి నేటి వరకు దినదిన అభివృద్ధి చెందుతూ వస్తున్నదని చెప్పారు. ప్రస్తుతం లక్షకు పైగా పుస్తకాలు, తాళపత్ర గ్రంధాలు, పురాతన నాణేలు కలిగిన ఒక అద్భుత మ్యూజియంగా సిపి బ్రౌన్ గ్రంథాలయం ఉందన్నారు. తెలుగు భాషాభిమానులు, సాహిత్యాభిమానులు, సాహితీ ప్రియులు, పాఠకులు సిపి బ్రౌన్ గ్రంథాలయాన్ని తమ సొంత ఆస్తిగా భావిస్తూ వస్తున్నారని తెలిపారు. తెలుగు భాషా వికాసానికి విశేష కృషి చేసిన తెలుగు సూర్యుడు సిపి బ్రౌన్ జయంతిని అధికారికంగా నిర్వహించడం ఎంతైనా సముచితమన్నారు. ఆ దిశగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇస్తే బ్రౌన్ అభిమానులు, తెలుగు భాషాభిమానులు కూడా ఎంతో సంతోషిస్తారని ఆయన అన్నారు. సిపి బ్రౌన్ గ్రంథాలయం అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కడప లో 3 రోజులపాటు జరగనున్న మహానాడులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

# ఆర్.వి ఏస్థెటిక్స్ డెంటల్ క్లినిక్ లో ఉచిత డాక్టర్ కన్సల్టేషన్

## దంత సమస్యలకు అత్యాధునిక వైద్య చికిత్సలు

## ప్రముఖ ఆర్థోడాంటిస్ట్ డాక్టర్ జి. వీరారెడ్డి



కడప టౌన్, మేజర్ న్యూస్: నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ఔట్ గేట్ ఎదురుగా కొత్తగా ప్రారంభించబడిన ఆర్.వి ఏస్థెటిక్స్ డెంట ల్ క్లినిక్ లో ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ ఆర్థోడాంటిస్ట్ డాక్టర్ జి.వీరారెడ్డి తెలిపారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ డెంటల్ క్లినిక్‌లో అన్ని రకాల అధునాతన దంత విధానాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. నాణ్యమైన ఇన్విజాలైనర్లు ఫిక్స్ క్లిప్‌లు ఉన్నాయని తెలిపారు.నొప్పిలేని దంత వైద్య చికిత్సలు తమ ప్రత్యేకత అని వివరించారు.లేజర్ విధానంలో దంతాలను తెల్లగా చేయడం జరుగుతుందన్నారు.పూర్తి నోరు, పాక్షిక నోటి ఇంప్లాంట్‌లు అమర్చుతామని తెలిపారు.డెంటల్ స్కానర్‌లను ఉపయోగించి చక్కటి పళ్ళ వరుసను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.అతి తక్కువ ధరకే కొత్త సాంకేతికతను కల్గిన జిర్కోనియం , ఇమాక్స్ లతో ఉపయోగించి క్రౌన్లు, బ్రిడ్జిలను సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.ఈ అన్ని రకాల దంత వైద్య ప్రక్రియలన్నీ రోగులకు అనువైన వాతావరణంతో చేయడం జరుగుతుందని చెప్పారు.ఆధునిక దంత వైద్యాన్ని వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లా ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఉచిత ఓపి సౌకర్యాన్ని ఉమ్మడి కడప జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉచిత అపాయింట్మెంట్ కొరకు 9493195941, 8143213121 అనే సెల్ నెంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు

# సిహెచ్వోలు సమ్మె విరమణ

## విధులకు హాజరైన 14 మంది సీహెచ్వోలు



దువ్వూరు, మేజర్ న్యూస్ : గత 27 రోజులుగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మె సోమవారం విరమించుకుని సిహెచ్వోలు విధులకు హాజరయ్యారు. వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ హామీ మేరకు, ఎపిఎంసిఏ నాయకులు సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. శుక్రవారం నాడు మంత్రి గారిని కలిసి సమస్యల మీద చర్చించడం జరిగింది, ఈ క్రమంలో మంత్రి కూడా సానుకూలంగా స్పందించి, సమ్మె విరమించి విధులకు హాజరు కావాలని, రాబోయే కాలంలో సమస్యల మీద పరిష్కారం చూపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది, మంత్రి సత్య కుమార్ హామీఇచ్చిన మేరకు, కాస్త జిల్లా స్థాయి ఉన్నతాధికారుల మేరకు సోమవారం దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 14 సచివాలయంల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ దువ్వూరు ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ వికసిత, డాక్టర్ హేమలత ల సమక్షంలో విధులకు హాజరయ్యారు. నెల రోజులు నుంచి సమ్మె చేస్తున్న సిహెచ్వోలు ఆయా సచివాలయంలలో విధులలో పాల్గొన్నారు.

# అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచార సభ సభ్యుల సమావేశం




యర్రగుంట్ల మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ జనరల్ బాడీ సమావేశం శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం చిలమకూరు నందు ఆదివారం ఆంధ్ర రాష్ట్ర కార్యదర్శి జయచంద్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు శంకరాచార్యులు అధ్యక్షతన, ఏవి నారాయణరెడ్డి గౌరవాధ్యక్షులుగా యర్రగుంట్ల మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్గా రవిచంద్రనను అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచార సభ (ఏ బి ఏ పి)రాష్ట్ర శాఖ వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి నారాయణరెడ్డి మాట్లాడుతూ తనవంతుగా ఏబిఏపి జాతీయ శాఖ వారు నారణం తోడు, పతనందిట్ట జిల్లా కేరళ వద్ద నిర్వహించే అన్నదాన శిబిరానికి తన వంతు గా ధన వస్తువు పైన సహాయం చేస్తానని తెలిపారు. గురుస్వామి నారాయణ రెడ్డిని, హరిప్రసాద్ ట్రస్ట్ సభ్యులు, బాలాంజ నేయులు మాజీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర కోశాధికారి రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు మురళి మరియు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమం లో సుమారు 60 మంది పైగా సభ్యులు పాల్గొని ఆహ్వానితులకు చిరు సన్మానం చేశారు.

# తపాలశాఖ అఖిలభారత జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా వెంకయ్య



జమ్మలమడుగు మేజర్ న్యూస్: తపాలా ఉద్యోగుల బిఎంఎస్ యూనియన్ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా ప్రకాశం జిల్లాకు చెందిన వెంకయ్యను ఎన్నుకోవడం జరిగిందని బిఎంఎస్ జాతీయ కార్యదర్శి పత్రిక ముఖంగా తెలియజేశారు.వెంకయ్య ప్రకాశం జిల్లాకు చెందినటువంటి చీరాల హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆయన డివిజన్ కార్యదర్శి స్థాయి నుండి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి వరకు కష్టపడి బిఎంఎస్ యూనియన్ తరపున పోరాటాలు చేసి జాతీయ ఉప కార్యదర్శిగా చతిస్గడ్ లో జరిగినటువంటి జాతీయ సమావేశంలో ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని తపాల శాఖ రాష్ట్ర ఉద్యోగ నాయకులు పత్రిక ముఖంగా శుభాకాంక్షలు తెలియజేశారు.బిఎంఎస్ యూనియన్ తరపున తపాలా ఉద్యోగుల సమస్యలపై కృషి చేస్తామని తెలిపారు.

# సీఎం సార్ పాస్టర్ల సమస్యలను పరిష్కరించండి

## న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ పాస్టర్ పి.మహేష్



కడప టౌన్ మేజర్ న్యూస్: నగరంలోని 48 డివిజన్ కృపా కాలనీ నందు సోమవారం ఏర్పాటు చేసిన ముఖ్య సమావేశంలో న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, ఉపాధ్యక్షు రాలు సిస్టర్ శాంతమ్మ మాట్లాడుతూ కడప మహానాడుకు వస్తున్న సీఎం చంద్రబాబు పాస్టర్ల సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. అలాగే క్రైస్తవులకు సూపర్ సిక్స్‌లో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాగా పాస్టర్లకు 7 నెలల గౌరవేతనం మాత్రమే అందిందని తెలిపారు. మైనారిటీ నిధులు చర్చి నిర్మాణాలు, మరమ్మత్తులు, ప్రభుత్వం ద్వారా పాస్టర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని విన్నవించారు. పాస్టర్లకు పెండింగ్ లో వుండే గౌరవ వేతనం విడుదల చేసి ప్రతి నెల అందించే విధంగా కృషి చేయాలని అభ్యర్థించారు. గౌరవ వేతనం కొత్తగా అప్లై చేసుకోవడానికి అర్హులైన పాస్టర్లకు ఆన్లైన్ ఓపెన్ చేయాలన్నారు. కార్యక్రమంలో పి.రవితేజ, శాంతి రాజు, రోజా, నరసయ్య, సరళ పాల్గొన్నారు

# ఊపిరి పీల్చుకున్న పురపాలక ప్రజలు..!

## పిచ్చికుక్క హల్చల్27 మందికి తీవ్ర గాయాలు..

## విషయం తెలిసిన వెంటనే స్పదించిన మున్సిపల్ కమిషనర్ సిబ్బంది,

## ఎట్టికేలకు కుక్కను పట్టుకున్న మునిసిపల్ సిబ్బంది



బద్వేల్ మేజర్ న్యూస్.. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో పిచ్చికుక్క ప్రవేశించి ఇష్టానుసారంగా ప్రజలపై దాడి చేసి దాదాపుగా 27 మందిపై కరిచిన సంఘటన బద్వేల్పట్టణంలో జరిగింది. పిచ్చికుక్క ఎక్కడ బడితే అక్కడ సంచరిస్తూ కనబరిచిన ప్రతి ఒక్కరిపై దాడి చేస్తుండడంతో ప్రజలు చిన్నారులు భయభ్రాంతులకు గురయ్యారు. పలు వీధులలో నిన్న రాత్రి వీధులలో తిరగాలన్న అడుచిన్నారులు మహిళలు ప్రజలు తీవ్రభయాందోళన గురయ్యారు. నుండి కంటిమీద కునుకు లేకుండా వికవికు మందు ఇళ్లలోనే గడిపారు. పాకలోనిహల్చల్ చేసి గాయపరిచినపిచ్చి కుక్క విషయమునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి గారి ప్రజలు తెలియ చేయడంతో స్పదించిన మున్సిపల్ కమిషనర్ తన పర్యవేక్షణలో 50 మంది సిబ్బంది తో టీమ్ లగా ఏర్పడి వీధులలో గాలించగా ఆచూకీ మున్సిపల్ కమిషనర్ మాధ్యమాల ద్వారా పట్టణంలో పిచ్చి కుక్క ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్నదని ప్రజలు అప్రమత్తంగా ఉండి అలాంటి ఆనవాలు కలిగిన కుక్క కనపడితే సమాచారం ఇవ్వాలని తెలపడంతో. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ని లక్ష్మీదేవి అమ్మ ఆసుపత్రి సందులో పిచ్చికుక్క కనబడడంతో వెంటనే మునిసిపల్ కమిషనర్ కు తెలియజేయడంతో వెంటనే సిబ్బంది అక్కడ చేరుకొని కుక్కను బంధించి నట్లు ఆయన తెలిపారు. పిచ్చికుక్కను పట్టికోవడంతో పుర ప్రజలు ఊపిరి పీల్చుకున్నారుకుక్కను పట్టుకోవడం లో శ్రమించిన సిబ్బందిని మునిసిపల్ కమీషనర్ అభినందించారు.

# స్వచ్ఛ మహానాడు కోసం క్లీనింగ్‌పై మంత్రుల సమీక్ష

**కడప– మేజర్‌న్యూస్**

రాబోయే మహానాడు సమావేశానికి సంబంధించి కడపలో జరుగుతున్న క్లీనింగ్, బ్యూటిఫికేషన్ కార్యక్రమాలను రాష్ట్ర మంత్రివర్యులు పరిశీలించారు. స్వచ్ఛ మహానాడు కార్యక్రమానికి డ్రెస్ కోడ్ జాకెట్‌లను మంత్రులు ధరించి కార్యకర్తలు అనుసరించవలసిన విధివిధానాలను తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గారు కడప మహానాడు కార్యక్రమాన్ని మరింత శుభ్రమైన, ఆకర్షణీయమైన వేదికగా మార్చేందుకు అన్ని చర్యలు చేపట్టబడుతున్నాయని వారు వెల్లడించారు, వ్యవసాయం, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు గారు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారు, స్వచ్చంద్ర చైర్మన్ పట్టాభిరామ్ గారు, బీసీ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు గారు, రుద్రరాజు పద్మరాజు గారు మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించి మహానాడును విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

















